## అచ్చెన్నాయుడు, సోమిరెడ్డిలను సత్కరించిన జన్ని



నెల్లూరు మార్చి 26, ప్రభాతవార్త-వైద్యం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజెరపు.అచ్చెన్నాయుడు పుట్టినరోజు సందర్భంగా విజయవాడలోని కింజెరపు నివాసంలో ఉదయం ఆయనను కలిసి, తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని అల్లీపురంలో ఆదివారం సోమిరెడ్డిల నివాసాల్లో వారిరువురిని కలిసి పూల బొక్కేలను అందచేసి శాలువాలతో రాష్ట్ర పార్టీ కార్య దర్శి జన్ని.రమణయ్య సత్కరించి, వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం శ్రీ వెంకటేశ్వరస్వామి లడ్డు ప్రసాదాలను అందచేశారు. వారు ఎల్లవేళలా ఆ స్వామి వారి ఆశీస్సులతో నిండునూరేళ్ళు ఆరోగ్యంగా ఉండాలని, ఎల్లప్పుడూ ఏడుకొండల వారి దీవెనలు ఉండాలని జన్ని.రమణయ్య ఆకాంక్షించారు.

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## వచ్చే నెలలో జిల్లాకు చంద్రబాబు రాక

కందుకూరు,మార్చి26,ప్రభాతవార్త ఏప్రిల్ మొదటి వారంలో మాజీ ముఖ్యమంత్రి,టిడిపి అధ్యక్షులు చంద్రబాబునాయుడు నెల్లూరు రానున్నారు. నెల్లూరు,కడప జిల్లాల జోనల్ సమావేశానికి ఆయన హాజరుకానున్నారు.ఏప్రిల్ నెల నుంచి పూర్తిగా చంద్రబాబుప్రజల్లోకి వెళ్లేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల గెలుపు జోష్ నుంచి కార్యకర్తలను మరింత ఉత్సాహపరిచేందుకు ఆయన జిల్లాల వారీగా కార్యక్రమాలను నిర్వహించనున్నారు.ఇందులో భాగంగా మార్చి28న హైదరాబాద్‌లో పార్టీ పొలిట్ బ్యూరోసమావేశం సుదీర్ఘ కాలం తర్వాత నిర్వహించనున్నారు.మేలో జరిగే మహానాడు నిర్వహణ సహాపలు అంశాలపై పొలిట్ బ్యూరోలో చర్చించడం జరుగుతుంది.హైదరాబాద్‌లో 42వ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని రెండురాష్ట్రాలకు చెందిన ప్రతినిధులతో నిర్వహించనున్నారు.నాంపల్లి ఎగ్జిబీషన్ గ్రౌండ్‌లోసభ ఏర్పాటు చేస్తున్నారు.ఇందుకు తెలుగు రాష్ట్రాలకు చెందిన పార్టీప్రతిని ధులు,శాసనస భ్యులు,ఎంపీలు,నియోజకవర్గ ఇన్‌చార్జిలతో పాటు క్షేత్రస్థాయి క్లస్టర్ ఇన్‌చార్జిలు కూడా పాల్గొనాలని రాష్ట్ర పార్టీ ఆదివారం ఆదేశించింది. అనంతరం ఏప్రిల్ మొదటివారంలో విశాఖ,నెల్లూరు,కడప జిల్లాలో పార్టీ జోన్1,జోన్4,జోన్5 సమావేశాలుచంద్రబాబు అధ్యక్షతన జరగనున్నాయి.మొదటివారంలో నెల్లూరుకి ఇందుకోసం ఆయన రానున్నారు.ఇందుకు అనుగుణంగా పార్టీ కార్యక్రమాల నిర్వహణ,రోడ్డు మ్యాప్ తెలుగుదేశం నేతలు సిద్ధంచేస్తున్నారు.

# అసత్య ప్రచారాలు సరికాదు: మంత్రి కాకాణి



నెల్లూరు సిటీ,మార్చి26,ప్రభాతవార్త ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పాలనలో రైతాంగం సంతోషంగా ఉందని ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు సరికాదని రాష్ట్ర వ్యవసాయ సహకారశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. నెల్లూరు పొదలకూరు రోడ్డులోనిమంత్రి క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులను ఆదుకునేందుకు గిట్టుబాటు ధరను కల్పిస్తున్నామన్నార ు.రంగుమారిన,తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వమేకొనుగోలుచేస రైతులను ఆర్థికంగా ఆదుకుంటుందన్నారు.పుట్టుకు అదనంగా 2వేల రూపాయలను చెల్లిస్తున్నామన్నారు.అన్నినియోజకవరాల్లో సమర్ధవంతంగా సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.రైతుల సమస్యల పరిష్కారంపై ఏ విధమైన చర్చలకైనా తాము సిద్ధమన్నారు.విషయ పరిజ్ఞానం లేకుండా విమర్శలు చేయడం సరికాదన్నారు.టీచర్లు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారని తప్పుడు ప్రచారాలు చేస్తున్నార న్నారు.అందరి అంచనాలు తారుమారు చేసి ఉపా ధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలు భిన్నమైనవని ఈ ఎన్నికలను ప్రా మాణికంగా తీసుకోలేమన్నారు.ప్రధాన్యత ఓట్ల కారణంగా మెజారిటీకి అనేక కారణాలు ఉంటాయన్నారు.ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో నలుగురు ఎమ్మెల్యేలు తమ అంతరాత్మకు వ్యతిరేకంగా ఓటు చేశారన్నారు.151సీట్లు గెలిచిన పార్టీకి నలుగురు ఎమ్మెల్యేలు వెళ్లిపోతే జరిగేనష్టమేమి ఉండదన్నారు.కొత్తవారిని ప్రోత్సహిస్తామని తెలిపారు.సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో నమ్మకంతో సీట్లు ఇచ్చి గెలిపించిన ఎమ్మెల్యేలు నమ్మకద్రోహం చేయడం సరికాదన్నారు.అభిప్రాయ భేదాలు ఉంటే ఐదేళ్లపూర్తి అయ్యాక పార్టీని వీడివెళ్లాలి కానీ ప్రభుత్వంపై ,ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై విమర్శలు చేయడం సరికాద న్నారు.ఇలాంటి వారిని ప్రజలు గమనిస్తుంటారని తెలిపారు.

## రైలుకింద పడి చెన్నై వాసి మృతి



నెల్లూరు క్రైమ్,మార్చి26,ప్రభాతవార్త నగరంలోని ప్రధాన రైల్వే స్టేషన్‌కు పడుగుపాడు రైల్వేస్టేషన్ మధ్య గూడ్స్ రైలు కిందపడి ఓ వ్యక్తి మృతిచెందినట్లు సమాచారం రావడంతో కేసు నమోదు చేసుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.రైల్వే పోలీసుల వివరాల ప్రకారం తమిళనాడు రాష్ట్రం చెన్నైలోని రెడ్‌హిల్స్ ప్రాంతంలో నివాసం ఉంటున్న రాజేంద్రన్(69) ఆత్మహత్య చేసుకోవాలని ఉద్దేశంతో ఆదివారం తెల్లవారుజామున గూడ్స్ రైలు కింద పడి మృతిచెంది ఉంటాడని తెలిపారు.ఇది నిజంగానే ఆత్మహత్య లేదా ఎవరైనా హత్య చేసిఇక్కడకు తీసుకువచ్చి ఉంటారా అనే కోణంలో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు నెల్లూరు రైల్వే పోలీసులు తెలిపారు.
లు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన సోమిరెడ్డి పుట్టినరోజు వేడుకలు



నెల్లూరు మార్చి 26, ప్రభాతవార్త-వైద్యం తెలుగుదేశం పార్టీ జాతీయ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకుని ఆదివారం అల్లీపురంలోని సోమిరెడ్డి నివాసంలో తెలుగుదేశం పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలతో చంద్రమోహన్‌రెడ్డి కిటకిటలాడిపోయింది. ఉదయం నుంచే నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూలమాలలు, పూలబొక్కేలు, మిఠాయిలు, కేకులు, శాలువాలతో తమ నేత సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసి, కేకులను కట్ చేయించి, మిఠాయిలు తినిపించి, శాలువాలు కప్పి, గజమాలలతో ఆయనను సత్కరించారు. తనకు శుభాకాంక్షలు తెలియచేయడానికి వచ్చిన ప్రతి ఒక్కరిని ఆయన పేరు పేరునా పలకరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ నాయకుడు, కార్యకర్త అనే భేదం లేని వ్యక్తి సోమిరెడ్డి అని కొనియాడారు. సోమిరెడ్డిలాంటి వ్యక్తి తాము ఎన్నడూ చూడలేదని, తమకు అవసరమైతే రాత్రి, పగలు అనేది ఏసమయంలోనైనా తాము ఫోన్ చేసి రెస్పాండ్ అవడమే కాకుండా, తాము కోరిన సహాయాన్ని వెంటనే చేసిపెడతాడని వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాంటి ఎల్లవేళలా మాకు అండగా ఉంటూ నిండు ఆయురారోగ్యాలతో జీవించాలని వారు ఆకాంక్షించారు. అ నంతరం అక్కడే నోవాబ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో సోమిరెడ్డి కార్యాలయం ఏర్పాటు చేసిన ప్రత్యేక రక్తదాన శిబిరంలో 150 మంది యువత రక్తదానం చేశారు. ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కొమ్మి.లక్ష్మయ్యనాయుడు, తెలుగు మహిళా అధ్యక్షురాలు పనబాక.భూలక్ష్మి, జన్ని.రమణయ్య, కప్పిర.శ్రీనివాసులు, కప్పిర.రేవతి, ఖాదర్‌భాషా, బీద. గిరిధర్, మేకల.రామ్మూర్తి, గోడ.పద్మ, శ్రీదేవి, సుశీలమ్మ, కొమారి.విజయ, నెల్లూరు.మురళీనాయుడు సర్వేపల్లి నియోజకవర్గం, ఆత్మకూరు నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## 5నెలలుగా జీతాలందకి ఆయాల అవస్థలు

చేజర్ల,మార్చి26ప్రభాతవార్త: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఆయాలకు 5నెలులగా జీతాలులేక అవస్థలు పడుతున్నారు. ప్రతిరోజు కూలినాలికి వెళ్ళి సంపాదించుకొని పొట్టగడుపుకునే తమను ఆయాలుగా పాఠశాలల్లో నియమించారు. ప్రతి రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు పాఠశాలల్లో పనిచేస్తున్నామని అయినా తమకు 5నెలులగా జీతాలు పడలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రెక్కాడితేకాని డొక్కాడని తమకు ప్రతినెలా జీతం అందేలా ఉన్నతాధికారులు ఆలోచించాలని వారు కోరుతున్నారు. జిల్లా అధికారులు స్పందించి వెంటనే తమకు జీతాలు అందేలా చూడాలని వారు కోరారు.

## ఉల్లాసంగా.. ఉత్సాహంగా



కోవూరు, మార్చి26 ప్రభాతవార్త : కోవూరులోని సాంఘిక సంక్షేమ వసతి గృహ ప్రాంగణంలో ఆదివారం వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా సంక్షేమ వసతి గృహ విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు సభను అలరింపజేశాయి. ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమలోని అన్ని కళలను బయటకు తీసి అధికారుల ప్రశంసలు కూడా పొందారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఏఎస్‌డబ్ల్యు మనోజ్, రాష్ట్ర వసతి గృహ సంక్షేమాధికారుల సంఘం అధ్యక్షుడు విజయ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు రాంబాబు, వసతి గృహ సంక్షేమాధికారులు వెంకట్రావు, నాగరాజు, పద్మ, సుప్రజ, సునీత, కార్యాలయ పర్యవేక్షకులు దయాకర్, సిబ్బంది ఉన్నారు.

# దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఒంటేరు



కలిగిరి,మార్చి26, ప్రభాతవార్త; ఇటీవల వచ్చిన అకాల వర్షానికి పంటలు దెబ్బతిని రైతులు ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఆదివారం మాజీ శాసన సభ్యులు, వైసిపిరాజకీయ సలహాదారులు ఒంటేరు వేణుగోపాలరెడ్డి పంటలు దెబ్బతిన్న ప్రాంతాలలో పర్యటించారు .మం డలంలోని కుమ్మరకొండూరు, అయ్య పరెడ్డిపాళెం, క్రాకు టూరు గ్రామాలలో తిరిగి దెబ్బతిన్న పంటలను పరిశీ లించారు.అదేవి ధం గా ఆప్రాంత రైతులతో కలసి జరిగిన సంగ టనపై వివరాలు అడిగితెలుసుకున్నారు .అనంతరం ఒంటేరు మాట్లాడుతూ గడచిన 30 సంవత్సరాల కాలంలో రైతలకు ఇలాంటి విపత్తు ఎప్పుడూ జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు చేతికి వచ్చే సమయంలో ఇలా రైతుపండించిన పంటలు నేలపాలవ్వడం ఏరైతు తట్టుకోలే రన్నారు. జరిగిన నష్టాని జిల్లా మంత్రి కాకాణిగో వర్దన రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రైతులకు తగువిధంగా న్యా యం జరిగేందుకు అన్నివిదాలా కృషి చేస్తానన్నారు. వర్షాదార పంటలపై ఆదార పడే రైతు ఇవిదంగా నష్టపోవడం తనను కలసి వేసిందన్నారు.ఏది ఏమైనా రైతు లకు న్యాయం జరిగేవిధంగా కృషిచేస్తానని, ఇదేవిషయం ముక్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానన్నారు. రైతులు అధైర్యపడ వద్దన్నారు.ఈ కార్యక్రమంలో స్తానిక నాయకులుదేవిరెడ్డి హర్షవర్దన్‌రెడ్డి,శ్రీని వాసరావు, వెంకటరామిరెడ్డి,మాదవరెడ్డి,యలమందయ్య, దాసరి మస్తాన్‌రావు ,రైతులు గ్రామస్తులుపాల్గొన్నారు.

## పార్టీకి మంచిరోజులు వస్తున్నాయి



ముత్తుకూరు,మార్చి26,ప్రభాతవార్త 2024లో జరిగే ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు.ఆదివారం ముత్తుకూరు మండలంలోని కృష్ణపట్నం పంచాయతీలో చంద్రమోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలుఅట్టహాసంగా నిర్వహించారు.ముందుగా పరమటిది నుంచి ర్యాలీగా వచ్చి మొలకపోలేరమ్మకు,అంజనేయస్వామికిపూలమాలవేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం కేక్‌కట్‌చేసి కార్యకర్తలకు,నాయకులకు పిల్లలకు పంచిపెట్టారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కృష్ణపట్నం పంచాయతీ నామీద ఎప్పుడూ అభిమానం చూపిస్తూ ఉంటారని ఆయన తెలిపారు.సర్వేపల్లి నియోకవర్గానికి నేను మంత్రిగా ఉన్నప్పుడు,ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎంతో అభివృద్ధిచేశరని ఆయన అన్నారు.కృష్ణపట్నం రైతాంగానికి,ఆక్వా రైతులకు టిడిపి మేలు చేయడం జరిగిందన్నారు.నాపుట్టినరోజు పండుగ సర్వేపల్లి నియోజకవర్గంలో నాయకులు,కార్యకర్తలు చేయడం అభినందనీయమన్నారు.టిడిపియూత్ ఉపాధ్యక్షులు,స్థానిక నాయకులు రాగాల శివకృష్ణతో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఇంత పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన శివకృష్ణను,వై.కోదండయ్యను అభినందించారు.ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు పల్లంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి,బొమ్మి సురేంద్ర,అక్కయ్యగారు ఏడుకొండలు,వావిళ్ళ వెంకటరమణయ్య,ఇంజేపల్లి,ఆదిశేషయ్య,కర్ణం నాగరాజు,రాగాల జనార్ధన్,పురిని కార్తీక్,సునీలు,మొలకయ్య,చెంచుబాబు తదితరులు పాల్గొన్నారు.

# పనికిమాలిన చంద్రబాబు పార్టీలో నేను చేరేదేంది ?

కావలి మార్చి 16 ప్రభాతవార్త పనికిమాలిన చంద్రబాబు టిడిపి పార్టీలోకి నేను చేరేదేమిటి అంటూ కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆనాటి మంత్రి నారాయణ మా ఇంటికి వచ్చి 50కోట్లరూపాయలు ఇస్తాను టిడిపిలోకి చేరమంటే చేరలేదు.. దటీజ్ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కావలి ముసునూరు జగనన్న మెగా లేఅవుట్లో లబ్దిదారులు, వివిధ శాఖల అధికారులతో ఆదివారం సమీక్షాసమావేశాన్ని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబునాయుడు, మాజీమంత్రినారాయణ మరియు కొన్ని పత్రికలపై ఆయన సెటైర్లు వేస్తూ దుయ్యబట్టారు. తాను నమ్ముకునేది జనాన్ని, జగన్‌మోహన్‌రెడ్డిని అని ఎమ్మెల్యే చెప్పారు. కావలి నియోజకవర్గ ప్రజలు ఆశీస్సులున్నంతకాలం తనకు ఎలాంటి భయం లేదన్నారు. తనమీద లేనిపోని అవినీతి కథనాలు రాస్తున్నారని వాటిలో ఏమాత్రం వాస్తవాలు లేవన్నారు. డబ్బుకోసం అయితే నేను బేంగుళూరులో వ్యాపారం చేసుకునేవాడినన్నారు. కావలి నియోజకవర్గ ప్రజలకు సేవచేయాలన్న తపనతో విద్యాసంస్థలు ఏర్పాటు చేశానన్నారు. బీద మస్తాన్‌రావులాగ ఫీడ్ ఫ్యాక్టరీలు ఆక్వాకల్చర్‌పెట్టి కోట్లు సంపాదించుకునేవాడినని అలాంటి ఆలోచన లేదన్నారు. ఈసారికూడా ప్రజలు ఆశీసులిచ్చి గెలిపించాలన్నారు. ప్రతిపక్షాలు, యల్లోమీడియా మాటలు నమ్మొద్దన్నారు. కావలి నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయమన్నారు. పేద ప్రజలను ఆదుకోవడమే తన లక్ష్యమన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్డీఓ శీనానాయక్, ఇన్‌చార్జి మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, లబ్దిదారులు, వైసిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బందెల వెంకటసుబ్బయ్యను ఓదార్చిన కాకాని గోవర్ధన్‌రెడ్డి



ముత్తుకూరు,మార్చి26,ప్రభాతవార్త ముత్తుకూరు మండలంలోని బ్రహ్మదేవం పంచాయ తీలోని గోవిందరెడ్డి పాలెం జడ్పీటీసి సభ్యులు బందులు వెంకట సుబ్బయ్య సతీమణి వెంకటసుబ్బమ్మ ఆదివారం గుండెపోటుతో మరణించడంతో విషయం తెలుసుకు న్నవ్యవసాయశాఖమంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి ఆ కుటుంబసభ్యులను ఓదార్చి ప్రగాడ సానుభూతి తెలిపారు.ఆ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఆయన వెంట మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్‌రెడ్డి,నెల్లూరుశివప్రసాద్,పోలిరెడ్డి చిన్న పరెడ్డి,గండవరం సుగుణ,స్థానిక నాయకులు కట్టా సు బ్రహ్మణ్యం,జ మీలు,బషీర్,మస్తాన య్య తదితరులు పాల్గొన్నారు.ఆ గ్రామంలో విషాదఛాయలు కమ్ముకున్నాయి.

# దశబ్దాల రైతులు కల నెరవేర్చిన మంత్రి కాకాణి




వెంకటాచలం మార్చి 26 ప్రభాతవార్త దశబ్దాలు కాలంగా అపరిష్కృతంగా ఉన్న కామినేని చేరువుకు సంబందించిన రైతులు కలను కాకాణి దృష్టికీ తీసుకోని వెళ్లడంతో చెప్పిన మాట ప్రకారం రైతులకు సాగుదారు ధ్రువీకరణ పత్రాలను పంపిణి చేశారు.మండల పరిదిలోని పుంజులూరుపాడు సమీపంలోని పోర్టు రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన సమావేశములో ఎగువమిట్ట, గూడ్లూరువారిపాళెం, పుంజులూరుపాడు గ్రామాలకు చెందిన 313 మంది రైతులకు 320 ఎకరాలు రైతులకు సాగుదారుని పత్రాలను మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి చేతులు మీదగా ఆదివారం పంపిణి చేశారు.అనంతరం మంత్రి కాకాణి మాట్లడుతూ ఈ ప్రాంత రైతుల సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకోని ప్రత్యేక శ్రద్ధతో 313 మంది రైతుల కల నేరవేర్చిడం జరిగిందన్నారు.సాగుదారుని పత్రాలు వలన రైతులకు అందవలసిన రైతు భరోసా,ఇన్‌పుట్, సబ్సిడి,ప్రభుత్వ పరంగా అందవలసిన అన్ని సంక్షేమా కార్యక్రమాలు అందుతాయన్నారు.దశబ్దాలు కాలంగా రామదాసుకండ్రిగ,ఇ డిమేపల్లి, జంగాలపల్లి రైతులకు సాగునీటి కాలువ లేక పంటలు వేయలేక ఇబ్బందిపడుతున్నారు.దీంతో ఎన్నిలక సమయంలో ఇడిమేపల్లి,రామదాసుకండ్రిగ రైతులు కాకాణి దృష్టికీ తీసుకోని వెళ్లడంతో సోంత నిధులు వేచ్చించి రైతులకు సాగునీరు అందించి శాశ్వత పరిష్కారం చూపడం జరిగిందన్నారు.కందలపాడు,పుల్లతీగలపాడు రైతులు కాలువకు అటు,వైపు,ఇటు,వైపు పోలాలు ఉండంతో సాగు సమయంలో ఇబ్బందిగా ఉందని కాకాణి దృష్టికి తీసుకోని వెళ్లడంతో దశబ్దాలు కాలంగా పెడింగ్‌లో ఉన్న కాలువను 60 లక్షలతో నిర్మించి వ్యవసాయ సీజన్‌లోపు బ్రిడ్జి పూర్తి చేసి రైతులు పంటలకు ఇబ్బంది లేకుండా చేయటం జరిగిందన్నారు.రైతుల విషయంలో రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రతి రైతుకు న్యాయం చేయటం జరిగిందన్నారు.కామినేని చేరువు సాగుపత్రాలు విషయంలో కృషి చేసి కలెక్టర్,జేసి,ఆర్డీవో,తహాశీల్దార్‌లను ప్రత్యేకంగా అబీనందించారు.ఈకార్యక్రముతో ఆర్డీవో మలోల ,వెంకటాచలం తహాశీల్దార్,కృష్ణ,ఎంపీడివో సుస్మిత,పుంజులూరుపాడు సర్పంచ్ మోహన్‌నాయడు,ఉప ఎంపిపి కనుపూరు కోదండరామిరెడ్డి,జిల్లా వైసిపి అదికార ప్రతినిది మందల వెంకటశేషయ్య,ఈదగాలి ఎంపీటిసి సభ్యులు వేమారెడ్డి రఘునందన్‌రెడ్డి, ఈపూరు మురళీధర్‌రెడ్డి రజనీకాంత్‌రెడ్డి, మండలంలోని వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉన్నత పాఠశాలనందు 3వ ఉచిత వైద్యశిబిరం



**కావలి రూరల్ మార్చి 26 ప్రభాతవార్త:** సంయుక్త సేవాసంస్థ ఆధ్వర్యంలో నెల్లూరు జెట్టి శేషారెడ్డి విజ్ఞానకేంద్రం మరియు కావలి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి సహకారంతో జి.వంశీ, బి.శ్రీనాథ్, యన్.శ్రీరాం బ్రహ్మం, జె.గంగాధర్, బి.భాగ్యరాజ్, జి.అనిల్‌కుమార్, యన్.నరేష్, జి.సుజన్, టి.శివకుమార్, యం.కృష్ణకిషోర్‌ల ధాతృత్వంతో కావలి పట్టణంలోని తుఫాన్‌నగర్‌లో ఉన్న శ్రీపొట్టిశ్రీరాములు మున్సిపల్ ఉన్నత పాఠశాల నందు 3వ ఉచిత వైద్యశిబిరం ఆదివారం నిర్వహించడం జరిగింది. భామా వ్యవస్థాపక అధ్యక్షులు లేబాకుల సుధాకర్‌రెడ్డి, దాత భాగ్యరాజులు ముఖ్య అతిథులుగా పాల్గొని ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్యశిబిరానికి లేబాకుల సుధాకర్‌రెడ్డి 12వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. ఈ వైద్యశిబిరంలో పాల్గొన్న పేదలకు సంస్థద్వారా ఉచితంగా షుగర్ పరీక్షలు, కావలి నర్సింగ్‌హోమ్ సహకారంతో బిపి, రక్తశాతం పరీక్షలు, బ్లడ్‌గ్రూప్ పరీక్షలు చేయడం జరిగింది. ఈ వైద్యశిబిరంలో డాక్టర్ బెజవాడ రవికుమార్, డాక్టర్ సుధీర్ కుమార్, డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ ఉమాచంద్, డాక్టర్ కర్నాటి రోహిత్, డాక్టర్ నక్కా రేవంత్‌లు పాల్గొని వైద్యసేవలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బెజవాడ రవికుమార్, డాక్టర్ కర్నాటి రోహిత్ మాట్లాడారు. సంయుక్త సేవాసంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 3వ వైద్యశిబిరంలో పాల్గొన్న పేదలకు షుగర్‌వ్యాధి, గుండెవ్యాధులపై ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన కల్పించడం జరిగిందన్నారు. సంయుక్త సేవా సంస్థ ద్వారా నిర్వహిస్తున్న అనేక సేవల్లో భాగంగా ఈ వైద్యశిబిరం పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియచేశారు. ప్రతి రెండు నెలలకోసారి నాల్గవ ఆదివారం జరిగే ఈ వైద్యశిబిరంలో పేదప్రజలు పాల్గొని వైద్యసేవలను ఉపయోగించుకోవాలని తెలియచేశారు. తదుపరి వైద్యశిబిరం మే 25వ తేదీ ఇదే కళాశాలలో జరుగుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమానికి సహాయం అందచేసిన దాత భాగ్యరాజు, ఆర్థిక సహాయం చేసిన లేబాకుల సుధాకర్‌రెడ్డికి, వైద్యసేవలు అందించిన డాక్టర్ కర్నాటి రోహిత్, డాక్టర్ నక్కా రేవంత్‌లకు సంయుక్త సేవాసంస్థ చిరు సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు జెట్టి శేషారెడ్డి విజ్ఞానకేంద్రం నుంచి కామయ్య, కృష్ణారావు, దాత భాగ్యరాజు, శిబిరం కమిటి సభ్యులు యం.అజిత్‌బాబు, యం.చంద్రశేఖర్, యంవియన్.ప్రసాద్, పివి.సాయితేజ, జనవిజ్ఞానవేదిక సభ్యులు షేక్ ఖాదర్‌బాషా, శ్రీచైతన్య కళాశాల యన్‌యస్‌యస్ విద్యార్థులు, పాఠశాల యన్‌సిసి విద్యార్థులు పాల్గొని వాలెంటీర్లుగా సేవలు అందించడం జరిగింది.

## ఎస్సీవర్గీకరణకు మాదిగలు సన్నద్ధం కావాలి

**మర్రిపాడు, మార్చి26ప్రభాతవార్త:** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు రెండవ విడత మాదిగల సంగ్రామ పాదయాత్ర మండల కేంద్రమైన మర్రిపాడులో ఈనెల 15న ఎంఎస్‌పి నెల్లూరుజిల్లా కన్వీనర్ పందిటి అంబేద్కర్ మాదిగ ఆధ్వర్యంలో సంగ్రామ పాదయాత్ర ఆదివారం 12వ రోజు మండలంలోని రాంపల్లిలో ఎంఎస్‌పి సీనియర్ నాయకులు బొద్దూకూరి మహేష్‌మాదిగ నేతృత్వంలో మొదలైంది. ఈ యాత్ర డిసిపల్లికి చేరుకోగా ఎంఎస్‌పి ఎమ్మార్పీఎస్ నాయకులు పాదయాత్రకు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 31న కలెక్టర్ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన 100రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని చెప్పి నేటికీ 9సంవత్సరాలు పూర్తవుతున్నా వర్గీకరణ బిల్లు పెట్టకపోవడం బిజెపి ప్రభుత్వం మోసం చేయడమేనని మండిపడ్డారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు పెట్టాలని లేదంటే బిజెపిని అడుగడుగునా అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. ఈనెల 31న జరిగే కలెక్టరేట్ ముట్టడికి జిల్లా నలుమూలల నుండి అధికసంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంఎస్‌పి సీనియర్ నాయకులు సోంపల్లి హజరత్‌మాదిగ, నాగిపోగు రమేష్ మాదిగ, నల్లిపోగు అంకయ్య, నల్లిపోగు చిన్నయ్య, పోలిచర్ల రామయ్య, నల్లిపోగు శ్రీను, పోలిచర్లశ్రీనివాసులు, బి.చంటియ్య, తిరుపాలు, బి.బద్రీనాథ్, రమేష్, విద్యార్థులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## పోలీసులకు వైద్య పరిక్షలు



**ఆత్మకూరు, మార్చి26ప్రభాతవార్త:** ఆత్మకూరు డివిజన్‌లోని పోలీసులకు ఆదివారం స్థానిక అభిరామ్ హాస్పిటల్ యజమాని డాక్టర్ శ్రావణ్‌కుమార్ గుండె సంబంధిత వ్యాధి పరిక్షలను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఆత్మకూరు సిఐ దివంగత సిఐ ఎం.నాగేశ్వరరావ్ గుండెపోటుతో మృతిచెందిన నేపథ్యంలో పోలీస్ శాఖలో ప్రతి ఒక్కరూ వైద్యపరిక్షలు చేయించుకోవాలని జిల్లా ఎస్పీ విజయారావ్ ఆదేశాలతో ఆత్మకూరు డియస్పీ కోటా ఆధ్వర్యంలో ఆత్మకూరు డివిజన్‌లోని పోలీసులకు గుండెసంబంధిత పరిక్షలను తమ హాస్పిటల్లో సంబంధిత వైద్యులతో ఉచితంగా చేసేందుకు ముందుకు వచ్చామన్నారు. రెండురోజుల నుండి పోలీసులకు తమ హాస్పిటల్లో ఈ పరిక్షలు నిర్వహిస్తున్నామని, సోమవారంతో ముగించనున్నామన్నారు. ఇప్పటివరకు 160మందికి ఈ వైద్యశాలలో గుండె సంబంధించిన అన్ని రకాల వైద్యపరిక్షలు నిర్వహించామని డాక్టర్ శ్రావణ్‌కుమార్ తెలిపారు.

## శ్రీరామనవమి వేడుకలకు పర్మిషన్ తప్పనిసరి



**మర్రిపాడు, మార్చి 26 ప్రభాతవార్త:** ఈనెల 30న జరగోయే శ్రీరామనవమి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని వివిధ గ్రామాల్లో ఉత్సవాలు జరిగేనేపథ్యంలో అనుమతులు తృనిసరిగా అవసరమని స్థానిక ఎస్ఐ పి.విశ్వనాథరెడ్డి తెలిపారు. ఏప్రిల్ 3నుండి 10వ తరగతి పరిక్షలు జరగనున్న నేపథ్యంలో విద్యార్థులకు ఎటువంటి సౌండ్‌పొల్యూషన్ తదితర ఇబ్బందులకు గురికాకుండా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత ఆయా ఆలయకమిటీలదే అని బహిరంగ ప్రదేశాల్లోమైక్‌సెట్‌కు పోలీసుల అనుమతులు తప్పనిసరి అని శ్రీరామనవమి వేడుకల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన కఠినచర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## పి.ఎస్.ఆర్ చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎల్.ఇ.డి బల్బులు ఏర్పాటు



**బిట్రగుంట, మార్చి26, ప్రభాతవార్త:** బోగోలు మండలం పలుగ్రామాలలో ఆదివారం బి.జె.పి రాష్ట్ర ఓ.బి.సి ఉపాధ్యక్షుడు పసుపులేటి సుధాకర్‌రావు తన చారిటబుల్‌ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం షుమారు 200ఎల్.ఇ.డి బల్బులను వీదిదీపాల స్తంబాలకు ఏర్పాటుచేశారని మండల బి.జె.పి అధ్యక్షుడు పసుపులేటి వెంకటేశ్వర్లు తెలిపారు, కావలి నియోజకవర్గానికి చెందిన పసుపులేటి సుధాకర్ గత శాసనసభ ఎన్నికల్లో గెలిస్తే న్యాయంచేస్తా ఓడితే సాయంచేస్తా అనే నినాదానికికట్టుబడి సొంత మండలంలో పలు ప్రజలకు ఉపయోగపడే సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. నిత్యం అందుబాటులోవుంటు ఆయన ఆదేశాలమేరకు ట్రస్టుద్వార ఈకార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషంగ వుందని తెలిపారు. ఆయన వెంట ట్రస్టు సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## సర్వేపల్లిలో 50 ఆలయాలు నేర్మించడం లక్ష్యం



పొదలకూరు మార్చి 26 ప్రభాతవార్త సర్వేపల్లి నియోజకవర్గంలో 50 దేవాలయాలు నేర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నానని ఇప్పటికి 28 ఆలయాలు నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం నుండి నిదులు మంజూరు అయ్యాయయని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరు మండలం మహ్మదాపురం గ్రామంలో ఆది వారం ఆయన రాధాకృష్ణా మందిరం నిర్మాణానికి భూమి పూజ జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతు ఒక్కొక్క ఆలయ నిర్మాణానికి 10 లక్షల రూపాయాలు వంతున 28 ఆలయాల నిర్మాణానికి 2 కోట్లా 80 లక్షల రూపాయాలు టిటిడి మంజూరు చేసిందని తెలిపారు. టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ దర్మారెడ్డిలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. మిగితా అన్ని కార్యక్రమాల కన్నా భగవంతుడి సేవ దేవాలయాల నిర్మాణం ఆత్మసంతృప్తి ఇస్తుందని అన్నారు. పొదలకూరు మండలంలో 9 దేవాలయాల నిర్మాణం జరుగుతుందని ఒక్కొక్క ఆలయానికి 10 లక్షల రూపాయాలు వంతు టిటిడి 90 లక్షల రూపాయాలు మంజూరు చేసిందని వివరించారు. ఆలయ నిర్మాణ కార్యక్రమంలో తనను భాగస్వామ్యం చేస్తున్న సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ప్రజాప్రతినిదులు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షా పత్రాలు భద్రం



**కోవూరు, మార్చి26పభాతవార్త :** కోవూరు మండలంలో ఏప్రిల్ 3వ తేది నుంచి జరగనున్న పదవ తరగతి పరీక్షలకు సంబంధించి ప్రశ్నా పత్రాలు ఆదివారం కట్టుదిట్టమైన భద్రత నడుమ కోవూరు పోలీస స్టేషన్‌కు చేరుకున్నాయి. ఈ మేరకు పదవ తరగతి పరీక్షలకు సంబంధించిన అధికారులు ప్రశ్నా పత్రాలను ట్రుకు పెట్టెలో పెట్టి సీల్ వేసే కార్యక్రమాన్ని చేపట్టారు. కోవూరు ఎంఈవో రహీమ్, కొడవలూరు ఎంఈవో వసంతకుమారితో పరీక్ష అధికారులు ఉన్నారు.

## ప్రమాదవశాత్తు పశువుల కాపరి మృతి



**కోవూరు, మార్చి26పభాతవార్త :** పశువులు కాసుకుంటూ జీవనం సాగించే ఆ కుటుంబంలో తీరని విషాదం చోటు చేసుకుంది. కోవూరు ఎస్సై డి. వెంకటేశ్వరరావు సమాచారం మేరకు ఈదూరు గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం ఇనమడుగులో ఓ రైతు దగ్గర పశువుల కాపరిగా ఉంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ మేరకు యథావిధిగా ఆదివారం పశువులు తోలుకుని జమ్మిపాలెం పెన్నానది పరివాహక ప్రాంతానికి వెళ్లాడు. ప్రమాదవశాత్తు సుబ్రహ్మణ్యం పెన్నానదిలో పడి మృతిచెందాడు. ఈ మేరకు మృతదేహం పెన్నానదిలో తేలడంతో గ్రామస్తులు కోవూరు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు కోవూరు ఎస్సై డి. వెంకటేశ్వరరావు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టంకు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## వైభవంగా అన్నదానాలు



**కోవూరు, మార్చి26పభాతవార్త :** కోవూరు మండలంలోని వేగూరు, ఇనమడుగు, తదితర ప్రాంతాల్లోని పోలేరమ్మ గుడిల వద్ద ఆదివారం నిర్వాహకులు పెద్దఎత్తున అన్నదానం కార్యక్రమాలు చేపట్టారు. ప్రాత:కాలమునే అమ్మవారికి సద్ది పోసి ప్రత్యేక పూజలను చేపట్టారు. అనంతరం గుడిల వద్ద భారీస్థాయిలో భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో చుట్టుపక్కల ప్రాంతాలనుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధితునికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేసిన దేవరాల



**బిట్రగుంట, మార్చి26, ప్రభాతవార్త:** బోగోలు మండలం కడనూతల గ్రామంలో కావలి సుబ్రహ్మన్యం గతకొంతకాలంగ పక్షవాతవ్యాధితో బాధపడుతున్నందున రాజ్యసభసభ్యులు బీదా మస్తాన్‌రావు ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి అతని ఆరోగ్యపరిస్తితిని వివరించి సి.ఎం సహాయనిధి నుంచి40వేలరూపాయల నగదును మంజూరు చేయించారని కావలి మాజి ఎ.ఎమ్.సి చైర్మన్ దేవరాల సుబ్రమణ్యం తెలిపారు. కడనూతల గ్రామంలో ఆదివారం బదితుడైనకావలి సుబ్రమణ్యంకు రాజ్యసభసభ్యులు బీదా మస్తాన్‌రావు తరపున నగదు చెక్కును అందజేశారు. ఈసందర్భంగ మాట్లాడుతు బడుగు బలహీన వర్గాల నేతైన బి.ఎం.ఆర్ ట్రస్టు చైర్మన్ రాజ్యసభసభ్యుడు బీదా మస్తాన్‌రావు ట్రస్టు తరపున ఎన్నో సేవాకార్యక్రమాలు చేపట్టి నిస్సహాయస్తితిలో వున్న వారిని ఆదుకుంటున్నారనిప్రశంశించారు. బి.ఎం.ఆర్ పనుల వత్తిడి కారణంగ స్వయంగ హాజరుకాలేనందున తనద్వార బాధితులకు అందజేయడం సంతోషంగ వుందని నగదు మంజూరుచేసిన సి.ఎం జగన్‌మోహన్‌రెడ్డికి రాజ్యసభసభ్యుడు బి.ఎం.ఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆయనవెంట రైల్వే విశ్రంత ఉద్యోగి మేకా సుబ్బయ్య, శాంతకుమార్, మారుబోయిన సురేష్, కావలి సురేష్, మేకా వెంకటరమణ, మద్దిబోయిన శేషాద్రియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కింజారపు అచ్చంనాయుడు జన్మదిన వేడుకలు



**బుచ్చి మార్చి 26 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలను బుచ్చిరెడ్డిపాళెం టిడిపినాయకులు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని 5 మండలాల నాయకులు బుచ్చిరెడ్డిపాళెం పార్టీ కార్యాలయంలో కేకును కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో అధికార ప్రతినిధి చెముకుల కృష్ణచైతన్య, జిల్లా రైతు విభాగం నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎం.వి శేషయ్య, బత్తల హరికృష్ణా, తాళ్ల నరసింహస్వామి, వింజం రామానాయుడు, బండ్ల కొండయ్యకోవూరు మండల పార్టీ అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, కోడవలూరు నాయకులు అమరేంద్రరెడ్డి, వీరేంద్రచౌదరి, బండ్ల కొండయ్య, జూగుంట పురషోత్తమ్, కౌన్సిలర్లు జూగుంట కళ్యాణ్, తాళ్ల వైష్ణవి, వల్లూరు శ్రీనివాసులు, ఇమ్మడి శెట్టి గోవందయ్య, మైనార్టీ నాయకులు అక్తర్, షబ్బీర్, పలువురు టిడిఎ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోలీసులకు వైద్య పరీక్షలు



**ఉదయగిరి మార్చి 26 ప్రభాతవార్త:** ఉదయగిరి, సీతారామపురం, దుత్తలూరు, వరికుంటపాడు మండలాలకు సంబంధించిన నాలుగు స్టేషన్లలలోని పోలీసులకు సిబ్బందికి జిల్లా ఎస్పి సిహెచ్ విజయరావు ఆదేశాల మేరకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయగిరి సర్కిల్ ఇనస్పెక్టర్ వి .గిరిబాబు మాట్లాడుతు డిఎస్‌పి వెంకటరమణ సూచనల మేరకు కావలిలోని కందుకూరు హాస్పటల్‌లో పోలీసులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి స్టేషన్‌లోని సిబ్బంది శారీరక వ్యాయామాన్ని కచ్చితంగా పాటిస్తు ఆరోగ్యంగా ఉండేందుకు కృషి చేయాలని తెలి పారు. ఈకార్యక్రమంలో ఉదయగిరి ఎస్ఐ ఎన్ ప్రభాకర్, వరికుంటపాడు ఎస్ఐ బాలమహేంద్రనాయక్, దుత్తలూరు ఎస్ఐ బాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సోమిరెడ్డి జన్మదిన సందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు



నెల్లూరు కార్పొరేషన్, మార్చి26, ప్రభాతవార్త రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు టెక్కిలి శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చంనాయుడు, సీనియర్ నాయకులు, మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిల జన్మదినం పురస్కరించుకుని నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి అబ్దుల్ అజీజ్ సూచనలతో ఆదివారం టిడిపి ఆధికార ప్రతినిధి సాబీర్‌ఖాన్ ఆధ్వర్యంలో బారా షహీద్ దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా ప్రార్ధనలు చేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లోతెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని మా నాయకులు కీలక భూమిక పోషించాలని కోరుకుంటూ పూజలుచేశామన్నారు. అలాగే రాష్ట్ర ప్రజలు ఈ వైసిపి ప్రభుత్వం వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులు నుంచి ఈ వైసిపి రాక్షస పాలన నుండి ప్రజలకు విముక్తి కలగాలని, మళ్లీ తెలుగుదేశం పార్టీ పాలనలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని ప్రార్ధనలు చేశామని పేర్కొన్నారు. పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి హయాద్ బాబామాట్లాడుతూ మొన్న జరిగినటువంటి పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో ఎమ్మెల్యే కోట ఎన్నికల్లో మరోకశాసనమండలి సభ్యులు ఎన్నిక కావడం టిడిపి శుభసూచికమన్నారు. రాబోయే రోజుల్లో టిడిపి అధికారంలో రావడం కొరకు యువ నాయకులు నారాలోకేష్ బాబుకూడా సుఖసంతోషాలతో కలకాలం వర్ధిల్లాలని ఆ అల్లాయొక్క కటాక్షాలు వారిపై ఉండాలని దువా చేసామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు జాఫర్, రసూల్‌ఇమ్రాన్‌ఖాన్, దేవరకొండ ప్రసాద్, అస్లం అఫ్జల్ మున్నా సుఫియాన్ శేషు, గీతా, కృష్ణా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కావలి బొందిలి సంఘం కార్యవర్గ సమవేశం



**అల్లూరు మార్చి 26 ప్రభాతవార్త:** కావలి పట్టణ బొందిలి సంఘం కార్యవర్గ సమావేశం ఆదివారం అల్లూరు మండలం ఇస్కపల్లి గ్రామంలో శ్రీ కృష్ణసింగ్ గృహంనందు జరిగింది. ఈ సమావేశానికి 16మంది సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశంలో కావలి పట్టణ బొందిలి సంఘం అధ్యక్షులు ఆర్‌బి.నాగరాజ సింగ్, ఇస్కపల్లి అధ్యక్షులు కృష్ణప్రసాద్‌సింగ్, నెల్లూరు నుండి బలదేవ్‌సింగ్, రాజారావ్‌సింగ్, ఇస్కపల్లినుండి విఠల్ సింగ్, అల్లూరు నుండి సుధీర్ సింగ్‌లు పాల్గొని పలు తీర్మానాలను చేయడం జరిగింది. ఏమైనా సమస్యలు ఉంటే మన సంఘం ద్వారా పరిష్కరించుకోవాలని బొందిలి కార్పొరేషన్‌ద్వారా సహాయసహకారాలు తీసుకోవాలని ఒబిసిలో మన బొందిలి సంఘంను చేర్చాలని ప్రభుత్వంనకు విన్నవించుకోవాలని పలుతీర్మానాలు చేయడం జరిగింది.

## ఘనంగా టిడిపి నేతల జన్మదినోత్సవ వేడుకలు



**కందుకూరు, మార్చి26, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజవరపు అచ్చం నాయుడు, పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా టిడిపి నేతలు వేడుకలు నిర్వహించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు పలువురు నేతలు కేక్‌కట్‌చేసి నాయకులకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దామా మల్లేశ్వరరావు, జనిగర్ల నాగరాజు, చిలకపాటి మధు, బెజవాడ ప్రసాద్, షేక్.రఫీ, చదలవాడ కొండయ్య, మహిళా నాయకురాలు బత్తెన ఆదెమ్మ, ముచ్చు రాజ్యలక్ష్మీ, కల్లూరి శైలజ తదితరులు ఉన్నారు. కాగా నెల్లూరులో ఉన్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని మాజీ ఎమ్మెల్యే దివి శివరాం, గోచిపాతలమోషే కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇంటూరి రాజేష్ ఆధ్వర్యంలో ఆయన కార్యాలయంలో ఆదివారంసాయంత్రం అచ్చంనాయుడు, సోమిరెడ్డిచంద్రమోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు.

## కావలిలో ఘనంగా కింజెరపు సోమిరెడ్డిల జన్మదిన వేడుకలు



**కావలి మార్చి 26 ప్రభాతవార్త:** కావలి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంనందు ఆదివారం రాష్ట్ర తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు టెక్కిలి శాసనసభ్యులు కింజెరపు అచ్చెనాయుడు మరియు మాజీ మంత్రి తెలుగుదేశంపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిల జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అధికసంఖ్యలో హాజరయిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానుల మధ్య భారీ కేక్‌ను కట్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ అతిరథ మహారథులైన కింజెరపు అచ్చెనాయుడు మరియు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిలకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. వీరు ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోట్లూరు శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, జిల్లా రైతు ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి యేగూరి చంద్రశేఖర్, పట్టణ ప్రధానకార్యదర్శి జ్యోతిబాబురావు, పట్టణ మైనార్టిసెల్ అధ్యక్షులు అబ్దుల్ రహీం, 31వ వార్డు ఇన్‌చార్జి మంచాల ప్రసాద్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెట్టప్రాంత చరిత్ర హీనుడిగా ఎమ్మెల్యే మేకపాటి



**వింజమూరు, మార్చి26ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గ మెట్టప్రాంత చరిత్రహీనుడిగా రాజకీయ చిత్రపటంలో ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి మిగిలిపోతారని వైఎస్‌ఆర్‌సిపి మాజీ మండల కన్వీనర్ పల్లాల కొండారెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు షేక్ తాటిచెట్ల కాలేషా ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఎన్నికల వ్యవహారంలో పార్టీ బలపరచిన అభ్యర్థికి ఓటు వేయకుండా వ్యవహరించిన తీరును నిరసిస్తూ ఆదివారం వింజమూరులో ఎమ్మెల్యే మేకపాటి దిష్టిబొమ్మతో పాతబస్టాండు సెంటర్‌నుండి బంగ్లాసెంటర్ వరకు డప్పుల మోతలతో , టపాసుల మోతలతో శవయాత్ర నిర్వహించారు. బంగ్లాసెంటర్‌లోని వైఎస్‌ఆర్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా ఎంపిటిసి సభ్యులు పల్లాల కొండారెడ్డి, కాలేషా, వనిపెంట సుబ్బారెడ్డి, వీరారెడ్డిలు , ఆనంగి రమణయ్యలు మాట్లాడుతూ వింజమూరు మండలంలో దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డిపై ఉన్న అభిమానంతో గతంలో కాంగ్రెస్‌పార్టీకి , నేడు ఆయన తనయుడు స్థాపించిన వైఎస్‌ఆర్‌సిపికి ఏ ఎన్నికల్లో అయినా మెజార్టీ ఈ ప్రాంత ప్రజలు ఇస్తుంటే ముఖ్యంగా గత ఎన్నికల్లో వైఎస్‌ఆర్‌సిపి అభ్యర్థిగా నిలబడిన మేకపాటికి 7వేలు మెజార్టీ తెస్తే చివరికి ఎన్నికైన తర్వాత గ్రూపు రాజకీయాలతో , ధనదాహంతో తమకు కన్నీటిని మిగిల్చాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణప్రాంతమైన వింజమూరుకు తాగునీటి వనరులు , మున్సిపాల్టీ స్థాయిని తెస్తారని ఆశచూపి ఈ మండల ప్రజలకు పగటికలగా మిగిల్చిన ఎమ్మెల్యే మేకపాటి క్షమార్హుడు కాదని దుయ్యబట్టారు. ఎన్నికైనప్పటి నుండి నియోజకవర్గంలోని నాయకులు వివిధరకాల పనులపై వెళుతున్న ప్రజల రక్తాన్ని కమీషన్ రూపంలో తీసుకొని వేధించారని నేడు పార్టీ నుండి సస్పెండ్ అయ్యి బెంగుళూరులో తన నివాసంలో ఉంటూ మీడియాలో తాను ఎలాంటి తప్పు చేయలేదని బుకాయించడం మేకపాటికి తగదన్నారు. అంగన్‌వాడీ ఆయా పోస్టు నుండి, కార్యకర్తల పోస్టుల వరకు వివిధ రకాల కాంట్రాక్ట్ ఉద్యోగుల నుండి లక్షలులక్షలు వసూలు చేశారన్నారు. పార్టీ పదవులు సైతం లక్షలాది రూపాయలకు అమ్ముకున్న నీచ చరిత్ర మేకపాటికే దక్కుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో రెండుమూడు వర్గాలుగా నేతలను తయారుచేసి నాయకుల మధ్య పోటీ పెట్టి ఎంపిటిసి, జడ్పీటిసి , సర్పంచ్ , సొసైటీలు , అనేక పదవులకు నగదు వసూలు చేసి అన్ని ప్రాంతాల్లో వర్గ విభేదాలను రాజేసి పోలీసుల కేసులు పెట్టించి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సచివాలయాలు, ఆర్‌బికెలు, డిజిటల్ లైబ్రరీలు ఇలా అనేక భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసే పార్టీ ఇచ్చిన పనులకు కూడా డబ్బులు వసూలు చేసిన ఘనత మేకపాటికే దక్కుతుందన్నారు. 10సంవత్సరాలుగా వైసిపి జెండా మోసిన నాయకులకు నేడు విలువలేకుండా చేసి కాంట్రాక్టర్లదగ్గర కమీషన్ తీసుకొని వారికి బిల్లులు రాక వారు పడే కష్టాలు దేవుడికెరుక అన్నారు. కమీషన్‌గా వచ్చిన డబ్బులు చాలక చిన్న చిన్న పనులకు కూడా నగదు వసూలు చేసి పార్టీని భ్రష్టు పట్టిచ్చారన్నారు. ఇలాంటి నేతకు ప్రభుత్వం తగిన గుణపాఠం చెప్పిందన్నారు. ఇప్పటికైనా అధిష్టానం కలుగచేసుకొని వైసిపికోసం కష్టపడి పనిచేసిన వారినుండి వసూలు చేసిన నగదును వారికి ఇప్పించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు గోపిరెడ్డి రమణారెడ్డి, బయపురెడ్డి రామసుబ్బారెడ్డి, కర్నాటి రామిరెడ్డి , తమిదల విజయరెడ్డి, దాట్ల విజయభాస్కర్‌రెడ్డి, ఆనంగి రాజేష్, గూడా చంద్రారెడ్డి, లెక్కల శ్రీనివాసులురెడ్డి, చీమల హజరత్‌రెడ్డి, అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, చీమల బలరామిరెడ్డి, లెక్కల శ్రీనివాసులురెడ్డి, జయంతిరెడ్డి, నర్సింహారెడ్డి, లక్ష్మీరెడ్డి, హజరత్‌రెడ్డి, కొంకల వెంకటేశ్వర్లు, కాసా రఘునాధరెడ్డి, దేగా వంశీ, గవ్వల మల్లిఖార్జున, తదితరులు పాల్గొన్నారు.

# యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి వల్లనే టిడిపి నాశనమై పోయింది

## యర్రంరెడ్డి ఇతర పార్టీలకు అమ్ముడుపోయాడు : టిడిపి



**బుచ్చి మార్చి 26 ప్రభాతవార్త** యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి వల్లనే టిడిపి పూర్తి స్థాయిలో నష్టపోయిందని కొడవలూరు మండల పార్టీ అధ్యక్షులు అమరేంద్రరెడ్డి తీవ్రంగా విమర్శించారు.బుచ్చిరెడ్డిపాళెం టిడిపి పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతుగోవర్ధన్‌రెడ్డి ఏ అసెంబ్లీ ఎన్నికలలో పార్టీకి మెజార్టీ తీసుకొని రాలేదని అన్నారు.4 సార్లు అసెంబ్లీ ఎన్నికలు వస్తే ఒక్క ఎన్నికలప్పుడు కూడా నువ్వు టిడిపికి మెజార్టీ తీసుకొని రాలేదని వారు విమర్శించారు.స్థానిక సంస్థల ఎన్నికల సమయంలోనేను మెజార్టీ తీసుకొని వచ్చాను అని చెప్పుకుంటున్న యర్రంరెడ్డి అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎందుకు మెజార్టీ తీసుకొని రాలేదు ? అంటే ఇతర పార్టీలకు అమ్ముడు పోయాడాఅని విమర్శించారు. బుచ్చిరెడ్డిపాలెం మండలంలో టిడిపి నాశనమైపోవడానికి నీ నియంతృత్వ పోకడలే కారణమని విమర్శించారు.వవ్వేరు బ్యాంకు అధ్యక్ష పదవి కోసం నువ్వు రకరకాల ఎత్తుగడలు వేసి పార్టీ మారావని విమర్శించారు. సూరా శ్రీనివాసులురెడ్డి పార్టీ వీడతాడని తెలిసి కాళ్ళు పట్టుకొని ఆపుకున్నారని ఆయన విమర్శించారు.అనంతరం కోవూరు మండల పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి మాట్లాడుతు మొన్నటి దాకా పెన్నాడెల్టా ప్రాజక్టు ఛైర్మన్‌గా పని చేసిన విషయం మర్చిపోవద్దని అన్నారు. మా నాయకుడు పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డిని, నియోజకవర్గ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డిని విమర్శించడం సరికాదని అన్నారు. మానాయకులు ఎటువంటి మాఫియాలు చేయడం లేదు.మీ నాయకులు మాఫీయాలు చేస్తున్నారు అందువల్ల మీ వద్ద బాగా డబ్బులు ఉన్నాయని విమర్శించారు.నువ్వు పార్టీలు మారుస్తు ఎదుటి వారిన్ని విమర్శించడం విడ్డూరంగా ఉందని అన్నారు. అనంతరం రావెళ్ల వీరేంద్ర చౌదరి మాట్లాడుతు గోవర్ధన్‌రెడ్డి పార్టీ నుండి వెళ్లి పోయిన తరువాత నిజమైన పార్టీనాయకులు,కార్యకర్తలు పార్టీకోసం కృషి చేస్తున్నారని అన్నారు.దినేష్‌రెడ్డి బూత్‌లోకి పోతున్నాడని కానిస్టేబుల్‌ని విఆర్‌కి పంపిం చారు.మరి నీవెంట పోలింగ్ బూత్‌లోకి వచ్చిన ఎస్ఐని ఎందుకు విఆర్‌కి పంపించలేదని ఆయన ప్రశ్నించారు. అనంతరం అధికార పార్టీ ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య మాట్లాడుతు బిసిలకు అండదండగా టిడిపి పార్టీ నిలబడిందని అన్నారు. పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి బిక్షతో పెన్నాడెల్టా ప్రాజక్టు ఛైర్మన్ అయిన విషయం మరిచిపోయి పోలంరెడ్డిని,దినేష్‌రెడ్డిని విమర్శించడం విడ్డూరంగా ఉందని అన్నారు. తొడలు కొడుతున్నామని మమ్మల్ని విమర్శించారు. మీతోడలు విరగగొట్టే రోజు దగ్గరలోనే ఉందని హెచ్చరించారు.రానున్న ఎన్నికలలో రేబాలలో టిడిపికి మెజార్టీ వస్తుందని అన్నారు.అనంతరం జూగుంట పురుషోత్తమ్ మాట్లాడుతు గోవర్ధన్‌రెడ్డి పార్టీలో ఉన్న సమయంలో పార్టీ ఏలా ఉంది.ఇప్పుడు ఎలా వుంది అనే విషయాన్ని ఒక్కసారి పరిశీలిం చుకోవాలని అన్నారు.టిడిపిని మండలంలో సర్వనాశనం చేసింది యర్రంరెడ్డి అని విమర్శించారు.ఇటీవల జరిగిన మున్సిపల్ ఎని న్నకలలో టిడిపి సత్తా ఎటువంటిదో చూపించాం. ఎంత మెజార్టీలతో గెలిచారు ఒక్కసారి గుర్తు చేసుకోవాలని అన్నారు.అనంతరం జిల్లా రైతు విభాగం నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతు పోలంరెడ్డి ఖర్చుపెట్టడం లేదు,ఆయన కుమారుడు ఖర్చు పెట్టడం లేదని చెప్పడం మంచి విదానాకాదని అనా న్నరు.ఇదే విధంగా ప్రెస్‌మీట్‌లు పెడితే అందరి చరిత్రలు బయటపెడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో అధికార ప్రతినిధి చెముకుల కృష్ణచైతన్య, జిల్లా రైతు విభాగం నాయకులు నెల్లూరు ప్రభా కర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎం.వి శేషయ్య, బత్తల హరికృష్ణా,తాళ్ల నరసింహస్వామి, వింజం రామానాయుడు,కోవూరు మండల పార్టీ అధ్యక్షులు ఇంతామల్లారెడ్డి,కోడవలూరు నాయకులుఅమ రేంద్రరెడ్డి,వీరేంద్రచౌదరి, బండ్ల కొండయ్య, కౌన్సిలర్లు జూగుంట కళ్యాణ్,తాళ్ల వైష్ణవి,వల్లూరు శ్రీనివా సులు, మైనార్టీ నాయకులు అక్తర్,షబ్బీర్, పలువురు టిడిపినాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గోన్నారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి



**సైదాపురం మార్చి 26 ప్రభాతవార్త** పదోతరగతి పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంపిపి పలుగోటి పెంచలమ్మ తెలిపారు.మండల పరిధిలోని కలిచేడు గ్రామంలోఉన్న ఎంఎంఎల్ డబ్ల్యూఒ హైస్కూల్ నందు ఆదివారంసరస్వతిదేవి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిపి పలుగోటి పెంచలమ్మ ముఖ్య అతిథిగా పాల్గోని మాట్లాడుతు పదోతరగతి విద్యార్థులు త్వరలో జరగనున్న పరీక్షలలో మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని తెలిపారు.ప్రతి విద్యార్థికి పదోతరగతి ఫలితాలు చాల కీలకమైనవని అన్నారు.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎస్ సురేష్‌బాబు, స్కూల్ విద్యా కమీటి ఛైర్మన్ విజయమ్మ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరి ప్రసాద్‌రెడ్డి,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గోన్నారు.

## అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలన్నదే ముఖ్యమంత్రి ధ్యేయం

**కావలి రూరల్ మార్చి 26 ప్రభాతవార్త** అర్హులైన పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలన్నదే ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలియచేశారు. కావలి రూరల్ మండలం అన్నగారిపాలెం గ్రామపంచాయితీలోని పూలదరువు గ్రామంలో ఆదివారం ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గడపగడపకు వెళ్లి ప్రభుత్వసంక్షేమ పథకాల కరపత్రాలను అందచేసి ఏమైనా సమస్యలు ఉంటే తెలియచేయాలని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో 91 రోజులుగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్విరామంగా సాగుతుందని ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని తెలియచేశారు. సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఎవరికైనా అర్హులకు సంక్షేమపథకాలు అందనట్లయితే నా దృష్టికి తీసుకువస్తే వారికి అందే విధంగా ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నాగన్నగారి శ్రీనివాసులు, గోళ్ల కిషోర్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అచ్చెంనాయుడు,సోమిరెడ్డి జన్మదిన వేడుకలు



ఉదయగిరి మార్చి 26 ప్రభాతవార్త మండలకేంద్రమైన ఉదయగిరిలో బస్టాండ్ సెంటర్‌లో ఉదయగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి బొల్లినేని వెంకటరామారావు ఆదేశాలతో ఉదయగిరి మండల కన్వీనర్‌చింతనబోయిన బయ్యన్న ఆధ్వర్యంలో కేకు కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెంనాయుడు పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులుమాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇద్దరు నేతలకు పుట్టినరోజు శుబాకాంక్షలు పార్టీనాయకులు తెలిపారు. ఈకార్యక్రమంలో బొజ్జా నరసింహులు,ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్షీనరసయ్య,రియాజ్, ఓబుల్‌రెడ్డి, మాలకొండయ్య,బ్రహ్మారెడ్డి,మాహభాషా, నజిల్‌ఖాదర్.బా లకృష్ణ,పులి సందాని, జల్సా,వెంకటేశ్వర్లు, నల్లిపోగు రాజా,వెంకటస్వామి,శివకృష్ణ, కార్యకర్తలు పాల్గోన్నారు.

## 31 వరకు గురుకుల ప్రవేశం తేది పొడిగింపు

**బుచ్చి మార్చి 26 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాలెం లోనిఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ద్వారా నిర్వహిస్తున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయాలలో 5 వ తరగతి, జూనియర్ ఇంటర్ ప్రవేశం ధరఖాస్తులు ఈనెల 31 వరకు పొడిగించినట్లు గురుకు పాఠశాల ప్రిన్సిపల్ కె జయలక్ష్మీ తెలిపారు.ఈ అవకాశం విద్యార్థులందరు సది ్వనియోగం చేసుకోవాలని వారు కోరారు. ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు.

# పోలేరమ్మతల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి



**కావలి రూరల్ మార్చి 26 ప్రభాతవార్త** కావలి వైకుంఠపురం పెంకులఫ్యాక్టరీ రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ పోలేరమ్మతల్లి తిరునాళ్ల సందర్భంగా ఆదివారం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొని అమ్మవారికి నూతన వస్త్రాలు, గాజులు, పసుపుకుంకుమ తదితర వస్తువులను అమ్మవారికి సమర్పించారు. అనంతరం అమ్మవారిని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన కావలి నియోజకవర్గ ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఎళ్లవేళలా ఉండాలని కోరారు. వైసిపి నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనమర్లపూడి వెంకటనారాయణ, యేగూరు చిన్నపుల్లయ్య, గుడ్లూరు మాల్యాద్రి, కొమరగిరి రాజు, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## బ్లిడ్జ్ ఓపెన్ చెస్ విజేతలకు బహుమతులు



కోవూరు మార్చి 26 ప్రభాతవార్త కోవూరు శ్రీచైతన్య టెక్నో స్కూల్ నందు ఓపెన్ రాపిడ్ మరియు ఓపెన్ బ్లిడ్జి చదరంగం పోటీలు నిర్వహించారు.ఈపోటీలు జిల్లా చెస్ అసోసియేషన్ ఆద్వర్యంలో జరిగాయి. ఆయా కేటగిరిలలో మొదటి రెండు స్థానాలలో నిలిచినటువంటి చదరంగం క్రీడాకారులు త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు ప్రాతినిద్యం వహిస్తారని అన్నారు.విజేతలైన వారికి ప్రిన్సిఫల్ డి హనుమంతరావు, డీన్ పెంచలబాబు, అసోసియేషన్ కార్యదర్శి మస్తానయ్యబహుమతి ప్రధానం చేశారు.ఈ టోర్నమెంట్‌కి ఆర్బిటర్లుగా సూరం వంశీకృష్ణా, వేముల ప్రదీప్ వ్యవహారించారు. విజేతలుగా బ్లిడ్జ్ ఓపెన్ విభాగం నుండి రామ్ లిఖిత్‌మఖం- నెల్లూరు,గొట్టేటి హిమతేజస్విని బుచ్చిరెడ్డిపాళెం, రాపిడ్ ఓపెన్ విభాగం నుండి గొట్టేటి హిమ తేజస్విని బుచ్చిరెడ్డిపాళెం, షేక్ సమద్ నెల్లూరు వారు బహుమతులు అందుకున్నారు.

## పోలీస్‌స్టేషన్‌కు చేరిన పదోతరగతి ప్రశ్నాపత్రాలు



ఉదయగిరి మార్చి 26 ప్రభాతవార్తవిద్యాశాఖనుండి ఉదయిగిరి పోలీస్‌స్టేషన్‌కు బందోబస్తు మద్య పదోతరగతి ప్రశ్నా పత్రాలు అందినట్లు ఎంఇఒ మస్తాన్‌వలి తెలిపారు. ఏఫ్రిల్ 3 వ తేది నుండి జరిగే పదోతరగతి పరీక్షలకుఅన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.మండలి పరిధిలో ఉదయగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ,సెయింట్ మేరీస్ స్కూల్,గండిపాళెంలోని జిల్లా పరిషత్ స్కూల్,ఏపి రెసిడెన్షియల్ స్కూల్,నాలుగు పరిక్షాకేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పదోతరగతి పరీక్షకు మొత్తం 524 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయనున్నారని తెలిపారు.

## వినూత్నమైన కార్యక్రమం గడప,గడపకు ప్రభుత్వం



మనుబోలు,మార్చి26,ప్రభాతవార్తః గడప గడపకు ప్రభుత్వం వినూత్నమైన కార్యక్రమమని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ ఫుడ్‌ప్రాసెసింగ్ మంత్రివర్యులు కాకాణిగోవర్ధనరెడ్డి అన్నారు.రెండవరోజు ఆదివారం సాయంత్రం గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగ ఆదివారం సాయంత్రం గురివిందపూడి గ్రామంలో పర్యటించారు.ఈసందర్బంగ ఆయన మాట్లాడుతు 40లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంట్ రోడ్,45 లక్షలతో శంకుస్తాపన చేసిన సామాజిక భవనం అనంతరంమీడియాతో మాట్లాడారు.ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల సమస్యల పరిష్కారంకోసం గడప గడపకు కార్యక్రమం చేపట్టారని గ్రామాలలోకివెళ్ళి ప్రజాప్రతినిధులు వెళ్ళి సమస్యలు తెలుసుకొని పరిష్కరించడమే అక్ష్యమని తెలిపారు,తెలుగుదేశంపార్టీ హయాంలో శిలాపలకాలకు పరిమితం కాకుండ తమ ప్రభుత్వం చిత్తసుద్దితో పనిచేస్తుందని తెలిపారు.దేశంలో ఏరాష్ట్రంలో లేనివిదంగ 2500రూపాయల పెన్షన్ 2750రూపాయలకు పెంచి ఇస్తున్న ప్రభుత్వం జగన్‌మోహన్‌రెడ్డి వక్కడేనని తెలిపారు.గరివిందపూడి గ్రామంలో 3కోట్లా 35లక్షల రూపాయలతో అమలు చేశామని తెలిపారు.వై.సి.పినాయకుడు మన్నెమాల సుధీర్‌రెడ్డి ఆద్వర్యంలోఅభివృద్ధి సంక్షేమకార్యక్రమాలు జరిగాయని తెలిపారు.ఈకార్యక్రమంలో మండలకన్వీనర్ బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి,ఎం.పి.పి గుండాల వజ్రమ్మ,వై.సి.పినాయకులు చిట్టమూరి విజయకుమార్‌రెడ్డి,ఏడెం మల్లికార్జునరెడ్డి,వల్లూరు హర్షవర్ధ న్‌రెడ్డి, కరివేటి చంద్రశేఖర్‌రెడ్డి,మారంరెడ్డి ప్రదీప్‌రెడ్డి,ముంగర రవీంద్రరెడ్డి,కలిచేటి జయశేఖర్‌రెడ్డి,నువ్వూరు పద్మనాభరెడ్డి,ఆవుల తులశీరామ్‌యాదవ్,మన్నెమాల శ్రీహరిరెడ్డి,చేవూరి ఓసూరయ్య,తదితరులు పాల్గొన్నారు.

## కరేడు శ్రీకృష్ణ ఆలయానికి భారీ విరాళం



ఉలవపాడు,మార్చి26,ప్రభాతవార్తతెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ మండలంలోని కరేడు గ్రామానికి ఆదివారంవచ్చారు.గ్రామస్తుల ఆహ్వానం మేరకు యాదవసంఘం పెద్దలు,తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలతో మాట్లాడారు.అనంతరం నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణ ఆలయానికి వెళ్లి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.పూజారులు ఆయనకు ప్రత్యేక పూజలు చేసి గౌరవిం చారు.గుడి నిర్మాణానికి రాజేష్ 2లక్షలా 2,116ల చెక్కును గ్రామస్తులకు అందజేశారు.అలాగే ఉలవపాడు మండలంలోని పలువురు తెలుగుదేశం నాయకులతో సమావేశమైయ్యారు.

**రాజేష్ ఆధ్వర్యంలో జన ్మదిన వేడుకలు.....** ఇంటూరి రాజేష్ ఆధ్వర్యంలో అచ్చంనాయుడు,సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# యంఎల్‌సీ మేరిగ మురళీధర్‌కు

# రాపూరులో ఘనంగా పౌరసన్మానం



**రాపూరు, మార్చి26ప్రభాతవార్త** ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల శాసనమండలి సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికై తోలిసారి రాపూరుకు వచ్చిన యంఎల్‌సీ మేరిగ మురళీధర్‌కు ఆదివారం ఘనసన్మానం నిర్వహించారు. స్థానిక హెచ్‌పి పెట్రోలు బంకు వద్ద నుండి ప్రచారరథంపైతిరుపతి జిల్లా పార్టీ ఆధ్యక్షుడు, రాష్ట కమ్యూనిటీ డెవలప్‌మెంటు బోర్డు ఛైర్మన్,వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్తనేదురుమల్లి రాంకుమార్ రెడ్డితో కలసి ఆయన ర్యాలీగా పట్టణంలోని సివికె ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు వచ్చారు.అంతకు ముందు ఆర్టీసి బస్టాండ్ కూడలిలో మేరిగ మురళీధర్ అభిమానులకు ఆయనకు క్రేన్‌తో గజమాలను వేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మేరిగ మురళీధర్ మాట్లాడుతూ తాను పార్టీ నీ నమ్ముకుని కష్టపడి పనిచేసినందుకు ముఖ్యమంత్రివైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తనకు ఎంఎల్‌సీ టిక్కెట్ ఇచ్చినట్లు తెలిపారు. తనకు ఎంఎల్‌సిగా అవకాశం వచ్చేందుకు పెద్దలునేదురుమల్లి రాంకుమార్ రెడ్డి పూర్తి సహాయ ,సహకారాలు అందించినట్లు తెలిపారు. ఈ ప్రాంత స్థానికుడిగా తాను రాపూరు అభివృద్ధికి రాంకుమార్ రెడ్డి తో కలసి పూర్తిస్థాయిలో సహకరించడం జరుగుతుందని తెలిపారు.నియోజకవర్గానికి దాపురించిన శని పోయింది వెంకటగిరి నియోజకవర్గానికి 4 సంవత్సరాలుగా దాపురించిన శాశ్వతంగా పోపయిందని వెంకటగిరి ఎమ్మెల్యేఆనం రామనారాయణ రెడ్డిని ఉద్దేశించి నేదురుమల్లి రాంకుమర్ రెడ్డి అన్నారు. తనను రాజ్యాంగ శక్తి అని సంబోదిస్తున్నఆనం తాను క్యాబినేట్ హోదాలో వుండే కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్‌ను అన్న విషయాన్ని వృద్ధాప్యం వల్ల మరచిపోయినట్లున్నారు అన్నారు.తాను క్యాబినేట్ హోదాతో వున్నాని, 2014 ఎన్నికలలో ఓడిపోయిన అనంతరం ఆయన ఏ హోదాతో ఆత్మకూరులో పెత్తనంచెలాయించారని ప్రశ్నించారు. రాష్ట ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి ఏమి వ్యావారాలు చేసి ఆస్తులు కూడ గట్టుకునారని అన్న ఆనం ఆయన ఏ వ్యాపారాలు చేసి ఆస్తులు కూడు గట్టుకున్నారరని ప్రశ్నించారు. తనకు తెలిసినప్పటి నుండి సజ్జల రామకృష్ణారెడ్డి అనేక వ్యాపారాలు చేశారన్నారు. అనంతరం మేరిగ మురళీధర్‌కు ఆయన చిన్ననాటి స్నేహితులు గజపూల మాల వేసి సన్మానించారు. అనంతరం పెద్ద ఎత్తున వైసిపి నాయకులు,కార్యకర్తలు, పలువరు మేరిగ మురళీధర్ అభిమానులు,వివిధ పార్టీలకు చెందినవారు మేరిగ మురళీధర్‌కు శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు బత్తిన పట్టాబి రామి రెడ్డి,పాపకన్ను సోదరులు మాజీ ఏయంసీ ఛైర్మన్ పాపకన్ను మధురెడ్డి, పాపకన్ను దయాకర్ రెడ్డి, మండల వ్యవసాయ సలహామండలిఛైర్మన్ నెల్లూరు రవీకంద్రా రెడ్డి, రాపూరు సర్పంచ్ భూపతి జయమ్మ,రాపూరు బిట్ 1 యంపీటీసి ఏటూరు గౌరి, ఏయంసీ వైస్ ఛైర్మన్ జి. వెంకటేశ్వర్లు, పలువురు స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు,కార్యకర్తలు, నేదురుమల్లి, పాపకన్ను,మేరిగ అభిమానులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గోన్నారు.

## వైసీపీకి రిటర్న్ గిఫ్ట్ ఇస్తాం



**నెల్లూరు మార్చి 26, ప్రభాతవార్త-వైద్యం** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలో పదికి ఎమ్మెల్యే సీట్లు గెలిపించి చరిత్ర తిరి గరాస్తామని వైసీపీని తగిన గుణపాఠం చెబుతామని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి.పట్టాభిరామిరెడ్డి హెచ్చరించారు. ఆదివారం నగరంలోని నర్తకిసెంటర్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పట్టాభిరామిరెడ్డి, నూతనంగా చంద్రబాబు నాయుడు సమక్షంలో టీడీపీలో చేరిన కోటంరెడ్డి.గిరిధర్‌లు పూలమాలలు వేసి ని వాళుర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పార్టీ రాజకీయాలకి అతీ తంగా కలిసి పనిచేయాలనే ఒక ధృక్ప దంతో రాష్ట మాజీముఖ్యమంత్రి చంద్రబా బునాయుడు ఆదేశాలతో పార్టీలో చేరానని గిరిధర్ అన్నారు. నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా వ్యతిరేక విధానలకు పాటుపడుతున్న వైసీపీకి చెందిన ఎమ్మెల్యేలకు తగిన గుణపాఠం చెబుతామని పట్టాభి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల గెలుపుతో ఇప్పటికే టీడీపీలో తీర్థం పుచ్చుకునేందుకు వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు సైతం సిద్ధం అవుతున్నారన్నారు. త్వరలోనే వైసీపీ పార్టీ ఖాళీ కాబోందని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంటనష్టంపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతా

**జలదంకి, మార్చి26, ప్రభాతవార్తః**



జలదంకి మండలంలోఇటీవల కురిసిన అకాలవర్షాలవల్ల దెబ్బతిన్న పంట నష్టంపై ప్రభుత్వ దృష్టికితీసుకువెళ్ళి రైతులను ఆదుకుంటామని కావలి మాజీ శాసనసభ్యులు,వై.సి.పిరాష్ట రాజకీయ సలహాకమిటి సభ్యులు వంటేరు వెణుగోపాలరెడ్డి చెప్పా రు.మండలంలోని ఆదివారం బ్రాహ్మ ణక్రాక,చినక్రాక,కుమ్మరకొండూరు గ్రామాలలో పంట పొలాల్లో పర్యటించి నష్టపోయిన పంటను పరిశీ లించడం తోపాటు రైతుల్ని ఆయన వివరాలు అడిగితెలుసుకున్నాడు.రైతన్నలను అన్నివిధాలుగ ఆదుకుంటా మని పంట నష్టంగురించి ఆదుకునేందుకు రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి దృష్టికి తీసుకెళతానని వారికి బరోస ఇచ్చారు.అకాల వర్షాలకు పంటదెబ్బతిన్న కర్షకులకు అన్నివిధాల సహాయ సహకారాలు అందించాలని ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికే ఉన్నతాదికారులను ఆదేశించడం జరిగిందన్నారు.కాగ వంటేరు స్వయంగ పంటలను పరిశీలించి రైతులకు బరోస ఇవ్వడంతో వారు తమసంతోషాన్ని వ్యక్తంచేశారు.ఇది ఇలావుండగ ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ భాధ్యతల రేసులోవున్న మాజీ శాసనసభ్యులు వంటేరు వేణుగోపాలరెడ్డి నియోజకవర్గంలోని గ్రామాలలో పర్యటించి రైతులకు అండగ వుంటామని చెప్పడాన్ని రాజకీయ విశ్లేషకులు చర్చించుకోవడం కొసమెరుపు.ఆయన వెంట మండల వై.సి.పి నేతలు ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి,బ్రాహ్మణక్రాక సర్పంచ్ ఇండ్ల సుధాకర్,రైతులు పాల్గొన్నారు.

## కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి



**కోవూరు, మార్చి26పభాతవార్త :** ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఫలితాలు మీ వెంటే ఉంటాయని ఏఎస్‌డబ్ల్యూ మనోజ్ అన్నారు. కోవూరులోని సాంఘిక సంక్షేమ వసతి గృహ సముదాయంలో ఆదివారం వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరానపటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అన్ని వసతి గృహాల్లోని సంక్షేమాధికారులు ప్రతి విద్యార్థిని తమ కన్న బిడ్డల్లాగా భావించాలన్నారు. అదేవిధంగా పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పదవ తరగతి విద్యార్థి దశలో అత్యంత కీలకమని, ఈ దశలోనే కొన్నింటిని త్యజించి ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. అప్పుడే అనుకున్న ఫలితాలను సాధించేదండుకు వీలు కలుగుతుందన్నారు. ఇంత పెద్దఎత్తున ఈ వేడుకలను నిర్వహించేలా చర్యలు తీసుకున్న సంక్షేమాదికారులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు కార్యాలయ పర్యవేక్షకులు దయాకర్. మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి పోటీతత్వాన్ని అలవరుచుకోవాలన్నారు. వసతి గృహాల్లో అందిస్తున్న సదుపాయాలను ప్రతి విద్యార్థి పూర్తిస్తాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇటువంటి వేడుకలు విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. వసతి గృహ సంక్షేమాధికారు వెంకట్రావు, మాట్లాడుతూ ఇటువంటి వేడుకలను తమ వసతి గృహ ప్రాంగణంలో తరచుగా నిర్వహిస్తూనే ఉన్నామన్నారు. దీంతో పాటు ఆటల పోటీలు కూడా నిర్వహించి వారిలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేలా చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇటువంటి ఆటల పోటీల వలన విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు మేదస్సు కూడా ద్విగునీకృతమవుతుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో,సంక్షేమాధికారులు, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమాధికారులు, నాగరాజు, పద్మ, సుప్రజ, సునీత,, సిబ్బంది ఉన్నారు.